పట్టలేనంత సంతోషంగా ఉంది. ఇల్లంతా కలయతిరుగుతున్నాను. 'కాళ్ళు పీకుతున్నాయి తాతయ్యా' అంటున్నా వినిపించుకోకుండా. మనవడి చెయ్యి పట్టుకుని ఇల్లూ, దొడ్డీ అంతా చెడతిరుగుతున్నాను.

"ఒరే రాజా. ఇక్కడో పెద్దమామిడిచెట్టుండేదిరా! దీనిముందే గేటు. ఈ పక్కన చింత,ఆ పక్కన వేప ఉండేవి. ఆ చెట్లు ఇప్పుడూ ఉన్నాయనుకో. కాని నా లాగే ముసలివైపోయాయి. కాని, రాజా, ఇవే నా చిన్నతనంలో తలలు విరబో సుకున్న బ్రహ్మరాక్షసులల్లే కనపడేవి. రాత్రిళ్ళు డాబామీద పడుకున్నప్పుడు అర్ధరాత్రి మెలకువ వ స్తే ఇక చూడు, కళ్ళు తెరవకుండగా గట్టిగా మూ సుకుని,

చల్లటి గాలీ, వెలుతురూ, చెట్టూ, చేమా ఇరుగూ, పొరుగూ, ఆప్యాయతలూ అక్కడ మచ్చుకైనా లేవు కదరా, రాజా."

ఇంతలో నన్నూ, రాజునూ వెతుక్కుంటూ వచ్చిన రమణ "స్నానికి లే నాన్నా" అన్నాడు.

"ఆఁ. సరేలే. దానికేం? చేస్తాలే గానీ, వినరా, రాజా! మానాన్నకు కోపం ఎప్పుడూ వచ్చేది కాదు. వ స్తే మాత్రం విపరీతం. అందుకని ఆ రోజంతా ఈ భోషాణంలో నక్కి కూర్చున్నా. ఆ రోజుల్లో ఇప్పటిలాగా టిఫిన్‌లు రోజూ చే సేవాళ్ళు కాదు. నెలకో, పదిహేనురోజులకో చే సేవాళ్ళు. అవీ అరిశలు, జంతికలూ, చేగోడీలూ, మినపసున్నుండలూ."

"నాన్నా, అవన్నీ మళ్ళీ చేయించి పెడతాగాని స్నానానికి లేవండి. పొద్దెక్కుతున్నది" అన్నాడు రమణ.

"అట్లాగేరా, రమణా! ఆ రోజున రాజా, భోషాణంలో కూర్చుని పది అరిశలు, క్రికెట్ బాలంత సున్నుండలు నాలుగైనా తిని ఉంటా. జంతికలూ, చేగోడీలూ చెప్పనక్కరలేదు. ఇక చూసుకో—మర్నాడంతా ఒకటే కడుపునొప్పి. అబ్బ! తలుచుకుంటే ఇప్పటికీ..."

"మామయ్యా నీళ్ళు చల్లారిపోతున్నాయి. స్నానానికి లేవండి. భోజనాల వేళవుతున్న" దంటూ జానకి హెచ్చరించింది. తప్పలేదు. లేచాను.

"ఓ డాడీ! తాతయ్య కెంత హుషా రొచ్చిం దనుకున్నావ్? నాకు కాళ్ళు నొప్పులంటున్నా వదలటం లేదు."

# వాటే ట్రాజెడీ తాతయ్యా

'అరుణ'



దుప్పటి ముసుగు పెట్టి, కూర్మాసనం వేసుకు పడుకునేవాణ్ణిరా!

"రాజా, ఈ పక్కన బాదంచెట్టుండేదిరా! చాటలంత ఆకులు, తియ్యటి బాదంపళ్ళు. ఇక్కడ ఎర్రగన్నేరుండేది. వాకిట్లో పూలవాజూ పెట్టినట్టే అనుకో. ఇప్పుడా రెండూ లేవు. ఈ మూ ల పశువుల పాక ఉండేది. ఆవులూ, బర్రెలూ ఎన్ని ఉండేవో! వాటి తువ్వాయిలతో తెగ ఆడుకునే వాణ్ణి. అవి అరుస్తూంటే వాటిని తల్లుల దగ్గర వదిలేవాణ్ణి. పాలు చాలక అమ్మ నన్ను కోప్పడేదనుకో.

"ఇటు చూడరా రాజా! దీన్నే భోషాణం అంటారు. చిన్నప్పుడు దీంట్లోనే నా మకాం. నాన్నకు కోపం వ స్తే చాలు, కనపడకుండా ఇందులో దాక్కునేవాణ్ణి. ఒక రోజు నాన్న జేబు గడియారం పగలగొట్టాను రా. నాన్న కెంత కోపం వచ్చిందో! అప్పుడు నాకు భయమే సి..."

"అంత చిన్నవాటికే కోపమా తాతయ్యా? మా డాడీ చూడు..."

"ఒరే బాబూ, డాడీ, జాడీ అనకురా. మీ నాన్న అమెరికాలో ఉండటం కాదు కాని నేను దేశాంతరవాసశిక్ష అనుభవిస్తున్నాను రా! నా చిన్నతనంలో ఏదైనా పెద్ద తప్పు చే స్తే గవర్నమెంట్లు ఈ శిక్ష వే సి అండమాన్లకి పంపించేదిరా. అట్లాగే మీ నాన్నను కన్నందుకు అమెరికా వాసశిక్ష వేశాడురా ఆ దేవుడు నాకు! ఈ

"పోనీ లేరా! మీ తాతగారు పాపం సొంత ఊరు, సొంత ఇల్లు చూడటంతో ఎక్సైట్ అవుతున్నారు" అంది జానకి.

"ఔన్రా రాజా! పాపం తాతయ్యకి అమెరికాలో తన అలవాట్లకి, స్నేహితులకి దూరమై కట్టే సినట్టుండి ఉంటుంది. చిన్న పిల్లాడిలా పొంగిపోతున్నాడు" అంటున్న రమణ మాటలు వింటూనే స్నానం కానిచ్చి వచ్చాను.


భోజనానికి అందరం కింద కూర్చున్నాం. కాళ్ళు వంగలేదు. తింటున్నంత సేపూ నడుం పీకింది. అలవాటు తప్పిపోయిందనుకుంటూ- "అమ్మాయ్! జానకీ, రాత్రినించి నా కొక బల్ల వేయించమ్మా. పీటమీద చతికిలబడి తినలేక పోతున్నాను."

"మరి తాతయ్యా, మీ పాత పద్ధతుల్లో అదొక్కటే నీకు నచ్చలేదా ఏం? కింద కూర్చుని లే స్తే ఎంత మంచి ఎక్సర్ సైజు, కాళ్ళకి ఎంత

బలం, ఎంచక్కా మీఋరు మేర కూర్చోవచ్చు."

"ఒరే భడవా! అవరా. నా వయసొస్తే నీకు తెలుస్తుంది." అందరం నవ్వుకున్నాం.

"మరి తాతయ్యా ఈ ఇంట్లో సెల్లార్



ఉందన్నావ్ చూపించు తాతయ్యా."

"ఔన్రా, నిజమే. నేలమాళిగ ఎక్కడుండేది ఇప్పుడు జ్ఞాపకం రావటం లేదురా...ఆఁ ఉండు! కొంచెం గుర్తొస్తున్నది. ఈ మూల గదిలో భోషాణం ఉండేదిరా...ఆఁ...దానికింద ఈ నేలమాళిగ ఉండేది. మరి చూద్దామా? మీ నాన్నను పిలవరా—భోషాణం ఇవతలికి లాగిద్దాం. ఒరే రమణా, రమణా, ఇటురారా భోషాణాన్ని ఇవతలకి లాగుదాం. దీనికింద నేలమాళిగుందిరా."

"ఏమిటి నాన్నా నీ చాదస్తం! ఆ నేలమాళిగ ఎట్లా ఉందో ఏమో! ఇన్నేళ్ళ దుమ్ముతో! రేపు తుడిపించాక చూద్దాంలే!"

"కాదురా రమణా. ఇప్పుడే పనివాళ్ళని కేకేయి చూద్దాం."

"సరే కానివ్వు. నువ్వూ, రాజూ ఒక అరగంట కూచోండి, నే బాగు చేయిస్తాను. ఈ లోగా నువ్వో కునుకు తియ్యి."

×× ×× ××

"తాతయ్యా, సెల్లార్ క్లీన్ చేశారు లే తాతయ్యా!"

"హోర్నీ, అప్పుడే వచ్చేసిండెండిద్రా? పద, ఒరే రమణా నువ్వుకూడా వస్తావుట్రా?"

"నాకు వేరే పనుందిలే నాన్నా. అయినా అక్కడి వాననకీ, కోరుకీ నీకు దగ్గొస్తుంది. రేపు చూపించరాదూ?"

"కాదులేరా ఇప్పుడే చూపిస్తాను. రారా. రాజూపోదాం."

"రెడీ తాతయ్యా. పద."

"రాజూ మెట్లు జాగ్రత్తగా దిగు చీకటిగా ఉంది."

"ఫరవాలేదు తాతయ్యా, నే నీ పెద్ద టార్చి తెచ్చానుగా."

"ఒరి పిడుగా, అసాధ్యుడివిరా!"

"తాతయ్యా. ఇక్కడేవో పాత ఇత్తడి సామానులున్నట్లుంది."

"అవా? అవి కంచువిరా-చాలా కాస్ట్లీ."

"తాతయ్యా. ఇక్కడ చూడు. ఏవో దేవుళ్ళ బొమ్మలున్నై. వన్, టూ, త్రీ, ఫోర్. తాతయ్యా ఒకటి కోతిబొమ్మ తాతయ్యా."

"అది కోతిబొమ్మ కాదురా. హనుమంతుల వారిది. ఆయన మహా భక్తుడు."

"అట్లాగా. తాతయ్యా? సారీ తాతయ్యా! ఇదుగో ఈ మూల ఒక గూడుంది తాతయ్యా. దీంట్లో ఏదో ఉంది."

"ఒరే రాజూ దాంట్లో చేతులు పెట్టబోకురా! తేళ్ళు గానీ ఉంటే..."

"సరే తాతయ్యా...ఇక్కడో పెట్టె ఉంది తెరవనా? ఛీ ఛీ...ఎంత దుమ్ము లేస్తున్నదో. లోపలేవో ఓల్డ్‌క్లోత్స్ ఉన్నాయి తాతయ్యా."

"తాతయ్యా ఇక్కడింకో గూడుంది ఇది ఖాళీగానే ఉన్నట్లుంది...లోపలేవో మెరుస్తున్నాయి తాతయ్యా. ఏవో డిస్కులు, రింగులు, కాయితం చుట్ట ఉన్నాయి. తియ్యనా తాతయ్యా?"

"నువ్వు లైట్ చూపించరా నే తీస్తాను. చెయ్యి పెట్టకు. ఆఁ లైటు ఆ మూలకి చూపించు. రాజూ, ఆ పేపరు ఇటు పట్టుకో, ఇవి అందులో వేస్తాను. ఇవే నువ్వన్న రింగులు. వీటిని కాలి మట్టెలంటారు. ఇదేమిటి? తాడుముక్క. దానికి నల్లపూసలు, ఇంకా బంగారు తాడు. దానికి మంగళసూత్రాలు. వీటినే రా రాజూ, నువ్వు డిస్కు లన్నది. ఉండరా, లైటాడించకు. ఇంకా ఉన్నాయి పట్టు. ఒక ఉంగరం, రెండు దుద్దులు, జిగినీ గొలుసు. ఆరు గాజులు, ముక్కుపుడకా, వీటి వెనుక ఒక కాయితం చుట్టాను. అబ్బో ఈ కాయితం చాలా పాతదిగా ఉందే! రాజూ, జాగ్రత్తగా చుట్ట విప్పు-చాలా పెళు సెక్కి-ఉంటుంది. చిరిగిపోవచ్చు. ఆఁ ఇంకేం లేవురా ఇందులో. రాజూ టైమెంతయిందిరా?"

"మూడైంది తాతయ్యా?"

"ఈ రోజు కిది చాల్లేరా, రేపు మళ్ళీ చూద్దాం. నడుం పీకుతున్నది."

"కాదు తాతయ్యా. ఇంకొంచెం..."

"ఒద్దులేరా నాన్నా. ఈ రోజుకి చాలు. ఆ కాయితంలో ఏముందో చూద్దాం పద."

"అయ్యయ్యో. కాయితం విరిగిపోతున్నది తాతయ్యా. ఎట్లా చదువుతాం?"

"అట్లా అయితే, ఆ మూల ఉన్న ఆ పాత పటం ఫ్రేము లాగేసి దాని అద్దం పట్టుకురా. కాయితాన్ని దానికింద పెట్టి చదువుదాం. ఆఁ నరిగ్గా పెట్టావా? ఇప్పుడు చదువుదాం ఉండు."

"పద్దెనిమిది వందల పదహారు యువ నామ సంవత్సర పుష్య బహుళ చవితి...అమ్మ బాబో అంత పాతదా?"

"ఏమిటి తాతయ్యా సంస్కృతం చదువుతున్నావా? ఎవరు రాశారు?"

"సంస్కృతం కాదురా అప్పా. ఇది రాసిన దాదావు వన్ సెవెంటీ ఇయర్స్ అవుతున్నదిరా. ఇప్పుడు నాకు సెవెంటీ. అంటే ఇంకా వంద ఏళ్ళ ముందు దన్నమాట. మా నాన్న నలభై..."

"అంటే పార్టీయా తాతయ్యా."

"ఔన్రా. పార్టీకే చచ్చిపోయాడు. నా కన్నా మా నాన్న ఇరవైఅయిదేళ్ళు పెద్ద. అంతకు ముందు దాదాపు డెబ్బైఅయిదేళ్ళ ముందు దన్నమాట! అంటే మాతాతయ్య వెంకట్రామయ్య గారి టైము దన్నమాట!"

"డొకెందుకు తాతయ్యా? సంతకం చూడరాదూ?"

"ఆఁ...ఆ కాయితాన్ని తిప్పి అద్దం కింద పెట్టు. జాగ్రత్త. ఆఁ చాలు. ఔన్రోయ్ ఈ సంతకం వెంకట్రామయ్య గారిదే!"

"అంటే నా కేమౌతాడు తాతయ్యా?"

"నాకు తాత తాత కనక నీకు గ్రేట్, గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్."

"అయితే నేను ఆయనకి ఆరవ జనరేషన్ కదూ!"

"అంతేరా. ఇక చదువుతా విను మరి. పద్దెనిమిది వందల పదహారు అనగా యువనామ సంవత్సర, పుష్య బహుళ చవితి నాకు కాళరాత్రి అయింది. నా జీవితంలో మరువరాని రోజు. నరకం అనుభవించిన రోజు! నా జీవితం తుడిచి పెట్టుకు పోయిన రోజు!

వంటలు మళ్ళి ఇళ్ళకు తెచ్చుకునే సమయం అది. ఎక్కడ చూసినా వంటకళ్ళాలు నిండుగా ఉన్నాయి. తాము పడిన కష్టానికి ప్రతిఫలం కళ్ళ చూసుకుని ఆనందిస్తున్న తరుణం అది. కాని, ఒక పక్క భయం పీకుతూనే ఉంది. ఈనగాచి నక్కలకు పెట్టినట్టు అవుతుందేమోనని దిగులు. అనుకున్నంతా అయింది. పక్క ఊరు పిండారీలు దోచుకున్నా రన్న వార్త వచ్చింది."

"అసలు పిండారీలంటే ఎవరు తాతయ్యా?"

"పిండారీలంటే బందిపోట్లురా! మరాటీలో 'పండారా' అంటే సేనల వెనుక ఆహారం కోసం వెతుక్కుంటూ తిరిగే అలగా మూక. ఆ పండారాలోంచి వచ్చిందే ఈ పిండారీ అనే మాట. వీళ్ళు హిందూ దేశంలో ఆ రోజుల్లో తిరుగుతుండే వాళ్ళు. కులమత భేదాలు లేవు. అన్ని కులాల వాళ్ళూ ఉండే వాళ్ళు. కాని, మహారాష్ట్రులు,

# భారత సూక్తము

వ్యాస మహర్షి ధర్మరాజుకు దానాన్ని గురించి చెప్పాడు. అందుకు ఉదాహరణగా ఈ విధంగా వినిపించాడు:

అతిథి ప్రియుడు విశిష్ట
వ్రతుడు విమత్సరుడు సత్యవచనుండు
విని
ర్జిత విషయేంద్రియుడు సము
న్నత పుణ్యుడు ముద్గలుడు ఘన స్థిర
బుద్ధిన్.

3-6-114

ముద్గలుడు అతిథి ప్రియుడు. మంచి వ్రతం కలవాడు. మత్సరం లేనివాడు. సత్యవ్రతుడు. ఇంద్రియాలను జయించినవాడు. గొప్ప పుణ్యం చేసినవాడు. స్థిరబుద్ధి కలవాడు.

దానం ఇచ్చేవాడు ఎలాంటివాడు కావాలో వివరిస్తున్నాడు.

ముద్గలుడు భార్యాపుత్రులతో కురుక్షేత్రంలో ఉంటాడు. ఉంఛవృత్తితో జీవిస్తాడు. పదిహేను రోజులు తూమెడు ధాన్యం కూడబెడతాడు. అమావాస్యకు, పౌర్ణమికి ఆ ధాన్యం వండిస్తాడు. వచ్చిన అతిథులకు భోజనం పెడతాడు. మిగిలినదానితో తాను, భార్యాపిల్లలు తింటారు.

అమావాస్యకు, పౌర్ణమికి ముందు పక్షం రోజులు వారికి భోజనం లేదు.

ఒక పర్వదినాన దుర్వాసుడు వచ్చాడు. అతడు ఉన్మత్తునివలె ఉన్నాడు. జడుడు, వివస్త్రుడు, మురికి నిండినవాడు, ఆకలిగొన్నవాడు ముద్గలుని దగ్గరికి వచ్చాడు.

దానం పుచ్చుకొనేవాడెలా ఉండాలో దుర్వాసునిలో చూపించాడు. అతడు ఆశతో రాలేదు. ఆకలిగొని ఉన్నాడు. అన్నంకోసం వచ్చాడు.

ముద్గలుడు దుర్వాసుని చూశాడు. అసహ్యించుకొనలేదు. ఆదరంగా ఆహ్వానించాడు. తూమెడు అన్నం అతని ముందు ఉంచాడు. దుర్వాసుడు తిన్నంత తిన్నాడు. మిగిలినది ఒంటికి రాసుకున్నాడు. వెళ్ళిపోయాడు.

ఆ కుటుంబానికి ఉపవాసం అయింది.

దుర్వాసుడు మళ్ళీ పర్వానికి వచ్చాడు.

ఆ కుటుంబానికి మళ్ళీ ఉపవాసం అయింది.

ఆ విధంగా దుర్వాసుడు ఆరు పర్వాలు వరుసగా వచ్చాడు. ముద్గలుడు విసుగు చెందలేదు. నిర్మల మనస్కుడై ఆతిథ్యం ఇచ్చాడు. ఆరు పక్షాలు ఆ కుటుంబానికి ఉపవాసాలు అయ్యాయి.

దుర్వాసుడు ప్రీతుడయ్యాడు. అన్నాడు:

మనమున నింద్రియముల వ
ర్తనమును సరిగా నొనర్చు ధర్మంబు దపం
బని చెప్పుదు రట్టి తపం
బనఘా నీయంద కలిగె సభినుత భంగిన్.

3-6-125

ఇంద్రియ నిగ్రహం, సరియైన ధర్మవర్తనమే తపస్సు అని చెపుతున్నాడు.

-దాశరథి రంగాచార్య

ఇరానీవాళ్ళు ఎక్కువమంది చేరేవాళ్ళు. సైన్యంలోంచి వెళ్ళగొట్టబడ్డ వాళ్ళూ, పారిపోయినవాళ్ళూ అధికం."

"వీళ్ళకి డబ్బుండేదా తాతయ్యా?"

"లేదు రా అబ్బి. మొదట్లో వీళ్ళు మహారాష్ట్ర, మొగల్ సైన్యాల వెంట జీతం బత్తెం లేకుండా మందలుగా తిరుగుతూ ఊళ్ళు దోచుకుంటూ, గాయపడిన సైనికులని చంపి దోచుకునే వాళ్ళు. యుద్ధం ముగిశాక శత్రువులని కొల్లగొట్టే వాళ్ళు. అదే వాళ్ళ సంపాదన.

"మరి తాతయ్యా వాళ్ళని ఆ రాజులు శిక్షించేవాళ్ళు కారా?"

"శిక్షించటమా? శిక్షించటానికి బదులు వీళ్ళు దోచి తెచ్చే డబ్బు కాశపడి మహారాష్ట్ర రాజులు వీళ్ళకి ఆశ్రయం, రక్షణా ఇచ్చేవాళ్ళురా. ఈ పిండారీ బలగాన్ని సింధియా, హొల్కార్ ఉపయోగించుకునే వాళ్ళు. పిండారీ పెద్దలను సగౌరవంగా సర్దార్లని పిలిచేవాళ్ళు. ఆ రాజ్యాల్లో వాళ్ళని సింధేషాహి, హొల్కార్‌షాహిలని పిండారీదళాలనీ పిలిచేవాళ్ళు."

"మరి వీళ్ళకి దేవుడూ, దయ్యం అంటూ ఏమీ లేదా తాతయ్యా?"

"ఆం. వీళ్ళదీ ఒక రకం హిందూమతమేరా! కాళిని కొలిచే వాళ్ళు ఆడవాళ్ళు హిందూ స్త్రీలల్లేనే వేషాలు వేసుకునే వాళ్ళురా అబ్బాయ్. గుర్రపుస్వారీ కూడా చేసేవాళ్ళు. పిండారీ ఆడవాళ్ళు మగవాళ్ళకన్నా క్రూరంగా ఉండేవాళ్ళు. పరమ కర్కోటకురాళ్ళు."

"వాళ్ళని చూసి అందరూ భయపడే వాళ్ళంటే పిండారీలు అంతమంది ఉండేవాళ్ళా తాతయ్యా?"

"ఈ పిండారీలు దాదాపు ముప్పైఅయిదువేలదాకా ఉండేవాళ్ళు రాజా! ఇరవైవేల గుర్రపుదళం, పదిహేను వేల కాల్బలం, కొంత తుపాకిబలం ఉండేది. ప్రతి పిండారీ దగ్గరా ఒక ఇత్తడి గన్నె, గొంగళి, పొడుగాటి బల్లెం ఉండేవి."

"మరి ఇన్ని వేలమంది ఒక్కసారిగా వచ్చి పడేవాళ్ళా తాతయ్యా?"

"లేదురా. ముఠాలు ముఠాలుగా తిరిగేవాళ్ళు ఈ ముఠాలని దర్రా అనేవాళ్ళు. ఒక్కొక్క ముఠాలో వందమంది నుంచి అయిదువందల దాకా ఉండేవాళ్ళు. పంటలు, కోతలు కోసి కుప్పలు వేసే సమయానికి మిడతలదండల్లే చడీ చప్పుడూ లేకుండా వచ్చి పడేవాళ్ళు. రోజుకొక పాతికా, ముప్పై ఊళ్ళు దోచేవాళ్ళు. ఇంకోసారి పదకొండున్నర రోజుల్లో మూడువందల ముప్పైతొమ్మిది ఊళ్ళు దోచారు. ఒకసారైతే పది రోజుల్లో నూటఏభై ఇద్దరిని చంపి మూడు వందలమందిని గాయపరిచారు. ఇక విను చదువుతా! పక్కఊరు పిండారీల దండు నాశనం చేసిందని వార్త వచ్చింది. ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని కూర్చున్నాం..."

"తాతయ్యా..."

"చదవనీరా, బాబూ..."

"ప్లీజ్ తాతయ్యా. ఈ ఒక్క ప్రశ్నే. మరి పిండారీలు ఊరిమీద పడితే ఊళ్ళో వాళ్ళు ఎట్లా ప్రొటెక్ట్ చేసుకునే వాళ్ళు?"

"రక్షించుకోవటమా? ఏదో ప్రయత్నం చేసేవాళ్ళు అంతే. ప్రతి ఊరిచుట్టూ ఒక పెద్ద ప్రహరీగోడ కట్టేవాళ్ళు. మధ్య మధ్య బురుజులు కట్టేవాళ్ళు. పెద్దగవని తలుపులు గడె మాసుతో చేసేవాళ్ళు. ఆ బురుజుల్లోంచి కనిపెట్టి చూస్తూ పహరా కాచేవాళ్ళు. దూరాన ఎక్కడైనా దుమ్ముతెర రేగినట్టు కనపడగానే నగారా మోయించి అందరినీ హెచ్చరించేవాళ్ళు. అందరినీ లోపలకు పిలిచి తలుపులు వేసేవాళ్ళు. కావలా తిరుగుతుండేవాళ్ళు. కొంతవరకూ ఆ ముఠాలతో తలపడి పోరాడేవాళ్ళే అనుకో. కాని, ఏం ప్రయోజనం? మిడతల దండులాగా వచ్చి పడే ఆ బందిపోట్లకి వీళ్ళొక లెక్కా? చాలామంది వీళ్ళ చేతుల్లో పడేకన్నా చావటమే మేలని ఇళ్ళకి నిప్పు పెట్టుకునీ, బావుల్లో దూకీ చచ్చేవాళ్ళు. బ్రతికి బయట పడినవాళ్ళు ఇంతకన్నా చస్తేనే బాగుండేది అని ఏడ్చేవాళ్ళు రా! అంతా సర్వనాశనమేరా రాజూ."

"వాళ్ళు వచ్చి ఏం చేసేవాళ్ళు తాతయ్యా?"

"ఏం చెయ్యలేదు? అంటే బాగుంటుందేమోరా నాన్నా. సర్వ నాశనమే! కూడా తీసుకుపోగలిగినదంతా మూటలు గట్టేవాళ్ళు. తీసుకెళ్ళలేని దాన్ని తగలబెట్టీ విరగ్గొట్టీ పాడు చేసేవాళ్ళురా. మనుషులని చిత్రహింసలు పెట్టేవాళ్ళు, చంపేవాళ్ళు."

"ఇదంతా నీ కెట్లా తెలుసు తాతయ్యా?"

"మా పెద్దవాళ్ళు చెప్పేవాళ్ళురా. ఒకసారేమైందనుకున్నావ్? ఇట్లాగే పక్క ఊరు బందర్లోకూడా మెరుపుదాడి జరిగింది. అక్కడి వాళ్ళు తలుపులు మూసుకున్నారు. బురుజుల్లోంచి వీళ్ళ రాక కనిపెట్టి వీళ్ళతో కలబడ్డారు. చివరికి బందిపోట్లదే పైచెయ్యి అయింది. ఊరి వీరుల్ని కట్టకట్టి ఒక పెద్ద గోతిలో పడేసి, వెధవల్లారా చావండి మీ కిదే శిక్ష అంటూ పక్కనే ఉన్న పంటకాలువ నీళ్ళు దీంట్లోకి మళ్ళించారుట. క్షణంలో ఆ గుంట నీటితో నిండిపోయింది. ఈ బందిపోట్లు ఊరివాళ్ళ పీడ విరగడైందని కేరింతలు కొడుతూ ఊళ్ళోకి వెళ్ళారు. కానీ వారిని మృత్యువు వెంటాడింది. గోతిలోని వీరులందరూ గజఈతగాళ్ళు. గుంటనిండటంతో పైకి వచ్చి జల్సా చేసుకుంటున్న దొంగలముఠా మీద పడి వాళ్ళని ముక్కలకింద నరికేశారు. కాని, ఇట్లాటి సంఘటనలు చాలా అరుదు. మరోసారి ఒంగోలు ప్రాంతంలో గోపాలరాజు అనే వీరుడు ఊళ్ళో జనాన్ని కూడగట్టుకుని ఊరిమీద పడ్డ పిండారీ ముఠాని మట్టుపెటాడు రా అబ్బి."

"సరే తాతయ్యా—ఇక ఉత్తరం చదువు."

"బందిపోట్లు ఊళ్ళమీద పడుతున్నారని రోజుకొక చోటు నించి కబురొచ్చేది. మేమందరం ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకక్కూచున్నాం. నాకు నిద్రతో కళ్ళు మూసుకు పోతున్నాయి. అమ్మా, నాన్నా ఏవో మాటలు నెమ్మదిగా మాట్లాడుకుంటున్నారు. ఉన్నట్టుండి అర్ధరాత్రి కేకలు, అరుపులు, ఏడుపులు. అమ్మా, నాన్నా నన్ను తట్టి లేపారు- 'ఒరే కన్నా బందిపోట్లు వచ్చారు లేవరా' అంటూ.

"నాన్న అమ్మను 'ఆ వెనకదారిన నువ్వు పారిపో లక్ష్మీ' అంటున్నాడు! మరి మీరూ, కన్నా ఏమౌతారండీ అంటూ అమ్మ ఏడుస్తున్నది. మేం బాగానే ఉంటాం కాని, నువ్వు చెరువుగట్టు దగ్గరికి పోరిపో...నీ కర్తవ్యం నీకు తెలుసుగా అంటూ నాన్న నన్ను తీసుకుని పరిగెత్తటం మొదలెట్టాడు. ఎక్కడ చూసినా అరుపులూ,

ఏడుపులూ, పెడబొబ్బలూ, పరుగులూ, గుర్రాల డెక్కల చప్పుడూ, పిండారీల పైసా, పైసా ఆంగ్రేజ్ పైసా, మొఘల్‌కా పైసా' అనే కేకలూను. నాన్న ఎంత దూరం పరిగెత్తాడో పాపం!. ఇంకొంచెం దూరంపోతే చాలు అడవిలోకి పోతాం. కాని, గుర్రపుడెక్కల చప్పుళ్ళు దగ్గరవుతున్నాయి. నాన్న రొప్పుతున్నాడు. అప్పుడు 'ఒరే కన్నా నాతో ఉంటే నువ్వుకూడా ఏమౌతావో! నువ్వీ చెట్టుమీద కదలకుండా కూచోరా కన్నా. ఏమైనాసరే నోరు మాత్రం తెరవవద్దురా కన్నా!' అని నన్ను చెట్టెకించి పరిగెత్తి చీకట్లో కలిసిపోయాడు. అదొక పెద్ద మర్రి. దాన్ని దయ్యాలమర్రి అనేవాళ్ళం. పగలు అటు పోయేవాళ్ళమే కాదు సాధారణంగా.

"డెక్కల మోతలు దగ్గరయ్యాయి. ఆకుల్లోంచి చూద్దునుకదా గుండె ఆగిపోయినంత పనైంది. ఒక్కో గుర్రంమీదా చాకిమూటలల్లే ఇద్దరు' ముగ్గురు అమ్మాయిలను మూటకట్టి వడేసి తీసుకుపోతున్నారు. వాళ్ళని బానిసలుగా అమ్ముతారుట- తరవాత తెలిసింది. ఆ ఆడపిల్లలు ఏడుస్తూ, కేకలు పెడుతున్నారు. వాళ్ళని నోరు మూసుకోమంటూ కర్రలతో బాదుతున్నారు. వినకపోతేనోళ్ళలో గుడ్డలు కుక్కుతున్నారు. ఈ ముఠావాళ్ళు దూరంకాగానే నేను చెట్టు దిగి ఊళ్ళోకి వెళ్ళాను. అక్కడ మా వెంకయ్య మామని, రాఘవయ్య బాబాయిని, వాళ్ళ ఇళ్ళ దగ్గర వాళ్ళని పట్టుకుని చావచితకబాదుతున్నారు- డబ్బెక్కడ దాచారంటూ ఇనపకడ్డీలతో, కొరడాలతో కొడుతున్నారు. నెత్తురు కారుతున్నది. కండలూడి పడుతున్నాయి. దాచిన చోటు చెప్పేదాకా కిందవడేసి గుండెలమీద రాళ్ళు పెట్టి తొక్కుతున్నారు. గుర్రాలచేత తొక్కిస్తున్నారు. పాపం సాంబయ్య బాబాయ్, కాంతయ్య అన్నయ్య నెత్తురు కక్కుతున్నారు! అబ్బ నాకు కళ్ళు తిరిగాయి. కొంత సేపు స్పృహ తప్పి అట్లాగే పడి ఉన్నాను. తిరిగి అరుపులకు కళ్ళు తెరిచి చూశాను. ఆ దొంగవెధవలు సంచుల్లోంచి బూడిద దోసిళ్ళతో తీసుకుని ఊరివాళ్ళ ముక్కుల్లో, నోళ్ళలో కుక్కుతున్నారు. వారు ఊపిరాడక దగ్గుతున్నారు. ఇది చాలనట్లు ఆ బూడిద సంచులు వాళ్ళ ముఖాలకేసి కడుతున్నారు. ఈ బాధలు తట్టుకోలేక కొంతమంది దాచినడబ్బు ఇచ్చేస్తున్నారు. మరికొంతమంది గుండెలవిసి చస్తున్నారు. బూడిద సంచీ కట్టించుకున్న లక్ష్మయ్యతాత నాలుగు నెలల్లో దగ్గుతూనే చచిపోయాడు పాపం.

"వీళ్ళకి కొంత దూరంలో మంటలు లేచాయి. అంటే అక్కడ ఆడవాళ్ళు తలుపులు వేసుకుని మంటలు పెట్టుకున్నా రన్నమాట! లక్ష్మయ్యతాత ఆ ఇళ్ళ వైపు పరిగెత్తుతుంటే తమ్ముడు భద్రయ్య వెళ్ళనివ్వకుండా పట్టుకున్నాడు- 'వీళ్ళ చేతుల్లో పడేకన్నా తగలపడి పోతేనే మంచిదన్నయ్యా' అంటూ. పక్కింటి సీతమ్మ పిన్నిని ఒకడు భుజాన వేసుకుని పోతున్నాడు.

"అమ్మ ఏమైందో, నాన్న ఏమైనాడో! నాకు దిగులూ, భయం కలిగాయి. ఏడుపొచ్చింది. ఏడుస్తూ ఊళ్ళోకి పరిగెత్తబోయాను. అప్పుడే అటు తప్పించుకు పరిగెత్తుకొచ్చిన ఎదురింటి చాముండి అక్కయ్య నన్ను గట్టిగా వాటేసుకుంది. 'కన్నా వెళ్ళొద్దురా' అని ఏడుస్తూ నేను చెయ్యి కొరికినా వదల్లేదు. చెంపపెట్టు పెట్టింది. ఆ దోపిడీ దొంగలు ఊరు వదిలేవరకు నన్ను వదల్లేదు. చాముండి అక్కయ్య పాపం ఇప్పుడే లోకానుందో!

"మర్నాడు ఊళ్ళోకెళ్ళాను. అంతా స్మశానమే! బూడిద కుప్పలే, నెత్తుటి మడుగులే! తెగి పడి ఉన్న చేతులూ, కాళ్ళూ, చచ్చిపడి ఉన్న వాళ్ళూను! మరునాటికి కాళ్ళీడ్చుకుంటూ వచ్చాడు నాన్న- నేను చెట్టుమీద లేనని ఏడుస్తూ, మా ఇల్లు అంటూ మిగిలింది మసి బారిన గోడలు, కూలిన కప్పు అంతే. తరవాత ఈ పాత గుంటూరు వదిలేసి కొత్తపేటలో ఇల్లు కట్టాడు నాన్న.

"అమ్మ ఇంకా రాలేదు. అంతా వెతుకుతున్నారు. రెండు రోజుల తరవాత నల్లచెరువులో తేలింది అమ్మ. అబ్బ! అంత చక్కటి అమ్మకు ఏ రూపం వచ్చిందో! నీళ్ళలో పడి ఆత్మహత్య చేసుకుందన్నారు. నన్నూ అమ్మను చూడటానికి తీసుకెళ్ళారు. చూస్తూనే 'అమ్మా' అంటూ గుండె లవిసేలా ఏడ్చాను.

"అంతా ఒక కలగా మిగిలిపోయింది. నాన్న అమ్మ నగలు ఎదురుగా పెట్టుకుని చూస్తూ కూచునేవాడు. తాను అమ్మని కాపాడుకోలేక పోయినందుకు ఎప్పుడూ కుమిలిపోతుండే వాడు. అమ్మ చీరలూ, పూజావిగ్రహాలూ, సామాన్లు అన్నీ ఈ నేలమాళిగలో పెట్టేశాడు. నాతో మాటలు తగ్గించాడు. పలకరించటంకూడా అరుదైపోయింది. రాను రాను అన్నం, నీళ్ళు కూడా వదిలేశాడు. నా సంగతే మరిచిపోతున్నాడు.

"ఈడుకుమించి ఎదిగిపోయాను. అన్నీ నేనే చూసుకుంటున్నాను. ఉన్నట్లుండి నాన్న ఎటో వెళ్ళిపోయారు. నాకు నేనే పెద్దవాణ్ణయ్యాను. ఊళ్ళో వాళ్ళ సాయంతో నిలబడ్డాను. పెళ్ళి చేసుకున్నాను. పిల్లలు కూడా పుట్టారు. అప్పుడప్పుడు అమ్మ గుర్తుకు వస్తుంది. అమ్మ సొమ్ములూ, వస్తువులను చూస్తూంటాను. వీటికి శాంతి చేయించి ఏ గుళ్ళోనైనా ఇవ్వాలన్న ఆలోచన. కాని, నాన్న ప్రాణప్రదంగా చూసుకున్న వాటిని ఆయన పెట్టిన చోటినుంచి కదిలించాలంటే మన సెందుకో అంగీకరించలేదు. వాటిని తాకలేకపోతున్నాను. అదుకని వీటిని ఎవరైనా, నా వంశంలో వాళ్ళు చూస్తే ఏ గుళ్ళోనైనా ఇచ్చేయండి. అమ్మ ఆత్మకు శాంతి కలుగుతుందేమో!

-వెంకట్రామయ్య."

అంతా నిశ్శబ్దం. ఉస్సురంటూ నా నిట్టూర్పు వినిపించింది.

"వాటే ట్రాజెడీ తాతయ్యా!"

"ఔన్రా అప్పా. దైవఘటన! ఏం చేస్తాం? అమ్మాయ్ జానకీ, మంచి రోజు చూడమ్మా. శాంతి చేయించి, ఈ నగలు అమ్మవారి గుళ్ళో ఇచ్చి వద్దాం."

"మంచిది మామయ్యా. ఎల్లుండి పంచమి. మంచి రోజు. అట్లాగే చేద్దాం."

పంచమినాడు ఆ కార్యక్రమం పూర్తి చేసుకుని పెద్దలకీ, దేవికీ ఒక దణ్ణం పెట్టుకున్నా-చల్లగా చూడమంటూ. ★

# చరితార్థం



నీరే ప్రాణాధారము ఈ జగతికిరా
నోరే మూ లాధారము నీ ప్రగతికిరా!

వన్నీటికి నిలయము పయనించు మేఘము
కన్నీటికి తావరము కనిపించని హృదయము
చల్లని పవనమ్ము సోక కురిసిపోవు మేఘము
ఒక్క మంచి పలుకుతోనే మురిసిపడును హృదయము!—

ఎంతెంతో ఎత్తులోన ఎగిరేటి మేఘాన్ని
ఎముకల గూడులోన వేసారిన గుండెను
కదిలించే కన్నతల్లి! కల్పవల్లిరా!!
అనుభూతికి ఆదరవు ఆ తరువేరా!—

నీడనిచ్చి గాలినిచ్చి మేడగట్ట కలపనిచ్చి
మందికి కావలసినన్ని మందులన్ని సమకూర్చే
తల్లి చెట్టురా! అది కన్న తల్లికన్న మిన్నరా!
తల్లి గొంతు కోయ నీవు తల పెట్టకురా!!—

ఆధ్యాత్మిక చింతనకు ఆశ్రయమే చెట్టురా
అణువణువును ఆత్మాహుతి చేసేది చెట్టురా
తర తమ భేదములు లేని తల్లి ఒడీ చెట్టురా
చెట్టు బ్రదుకు నీదైతే చరితార్థమె జన్మరా!

-పులికంటి కృష్ణారెడ్డి